08–05–2020

అమరావతి

## విశాఖలో గ్యాస్ దుర్ఘటనపై సీఎం సమీక్ష

- అమరావతి: గ్యాస్ లీక్ దుర్ఘటన, అనంతరం తీసుకున్న చర్యలపై సీఎం సమీక్ష
- క్యాంపు కార్యాలయంలో సమీక్షించిన సీఎం
- విశాఖపట్నం నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న సీఎస్ నీలం సాహ్ని, కలెక్టర్ వినయ్‌చంద్, పోలీస్ కమిషనర్ ఆర్ కే మీనా
- ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా అదుపులో ఉందన్న సీఎస్
- ఫ్యాక్టరీలో గ్యాస్ లీక్ నివారణకు చేపట్టిన చర్యలను సీఎంకు వివరించిన కలెక్టర్
- ట్యాంకర్‌లోని రసాయనంలో 60శాతం పాలిమరైజ్ అయ్యింది
- మిగిలిన 40శాతం కూడా పాలిమరైజ్ అవుతుంది
- దీనికి 18 నుంచి 24 గంటల సమయం పడుతుందని నిపుణులు చెప్తున్నారు
- ఫ్యాక్టరీలోని అన్ని ట్యాంకులు కూడా భద్రంగా ఉన్నాయి
- విశాఖకు స్పెషల్ చీఫ్ సెక్రటరీ నీరబ్ ప్రసాద్, పీసీబీ మెంబర్‌సెక్రటరీ వివేక్ యాదవ్ వస్తున్నారు:
- ఘటనపై సమగ్ర విచారణ జరిపి తగిన కార్యాచరణ ప్రణాళికతో రావాలని సీఎం ఆదేశం
- కాలుష్య నివారణా మండలి క్రియాశీలకంగా ఉండాలని సీఎం ఆదేశం
- కాలుష్యకారక అంశాలపై ఫిర్యాదులు, వాటిని నివారణకు, పాటించాల్సిన స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్‌ను సిద్ధంచేయాలన్న సీఎం

- విశాఖపట్నంలో ఇలాంటి విషవాయువులు ఉన్న పరిశ్రమలు ఎన్ని అన్నదానిపై గుర్తించండి:
- అందులో జనావాసాల మధ్య ఉన్న పరిశ్రమలను గుర్తించండి:
- మళ్లీ ఇలాంటి ఘటనలు జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న దానిపై దృష్టిపెట్టండి:
- భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వాటి తరలింపుపై కూడా విధానపరమైన ఆలోచనలు చేయండి:
- జరిగిన ఘటనను  దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో ప్రజలకు ఇబ్బంది రాకుండా జనావాసాలకు దూరంగా తరలింపుపై తగిన ఆలోచనలు చేయండి:
- అలాగే ఫ్యాక్టరీలో ప్రస్తుతం ఉన్న రసాయనాలను తరలించే అవకాశాలపై వెంటనే చర్యలు తీసుకోండి:
- లేదా ఉన్న ముడిపదార్థాలను పూర్తిగా వినియోగించేలా చర్యలు తీసుకోవాల్సిన మార్గాలపైకూడా ఇంజినీర్లతో మాట్లాడండి:
- మరణించిన వారి కుటుంబాలకు ప్రకటించిన కోటి రూపాయల చొప్పున పరిహారాన్ని వెంటనే విడుదల చేయాలని సీఎం ఆదేశాలు

- - - - - - - - - - - - - - - - - -